

# కొలకలూరి
# వెంకమ్మగారి పొలం

పోతబడి విరుగుబడితోంతలా వర్లవికోటూ, నెరిసిన తల తెలుపుదనం తెలియనీయకుండా నుడలు విడివడని తెల్లని తలపాగా, అరిగి సేరిక అయిన కాళ్లజోడూ, మెలికలుతిరిగిన పింత కొత్తమ్మూ, కళ్లకు క్రిందగా జారి ముక్కుమీద ఉండే దారంకట్టిన కళ్లజోడూ, ఇవి మాధవయ్య అంటే.

ఐదేవండ్లుగా జీవితం ప్రారంభించి, ఎందరో పిల్లలకు చదువుచెప్పి, ఆ తృప్తితో ఉద్యోగం ఐదారు సంవత్సరాల క్రిందట విరమించాడు.

అప్పటికీ, ఇప్పటికీ ఆయన ఆకారంలో మార్పు ఒక్క చింతబెత్తమే! అందుకే ఉదంటా ఉంది.

ఎప్పుడయినా కోనేటి అవతలి గట్టుమీద రావిచెట్టు ఆకులు సూర్యకిరణాలు పడి మెరుస్తున్న చోటుగాని, ఊరి బావిదగ్గర గ్రామసావిడిలో గతంలోని అనుభవాలు చెబుతూగాని, వేపమాను క్రింద రచ్చబండమీద కూర్చుని గ్రామంలోని తగాదాలకు పరిష్కారం చెబుతూ గాని కనబడుతూ ఉంటాడు.

అప్పటిలో ఆవూరు ఒకటి ఆంధ్రదేశంలో ఉందని ఎవరికీ తెలియదు. రెండెడ్లబండి ముఖ్యమయిన ప్రయాణసాధనం. వినోదాలూ అవీ పురాణాలతో కథలుగా చెప్పుకుంటూ ఉండేవారు.

ఆవూరులో పొలం అమ్మినా, కొనినా, అప్పు పుచ్చుకొన్నా, ఇచ్చినా ఆయనకు తెలియకుండా జరగదు. పసివాళ్లకు పాఠాలు చెప్పటం మొదలు ముసలివాళ్లను పరామర్శచేయటందాకా ఆయనకు కర్తవ్యంలాగా ఉండేది. ఆయనకు ఎంత జాలి ఉందో అంత కోపంకూడా ఉండేది.

తను చెప్పిన [illegible] అలకనటో ఉంటే [illegible] అప్పుడప్పుడు [illegible] పొందిన [illegible] చదుతూ అదమాయిస్తూ మేధావులు మార్పులు.

# చవనామృతము (Elixir-De-Chavana)

అందరూ వాడదగిన టానిక్కు




బాలరక్ష

పిల్లల ఆరోగ్యమునకు.

కోరువారికి సూచీ పత్రములు పంపుదుము.

ప్లాకిస్టులు కావలెను:

లక్ష్మీనారాయణ కంపెనీ

కాకినాడ






# అందమైన షాంపూ... రామణీయమైన కురులు — ఈ రెండూ మీకు పామోలివ్‌లో లభించును!




పామోలివ్ షాంపూ మేలురకమా కొబ్బరి నూనె తేర్పబడిన ప్రఖ్యాతిగాంచిన మిశ్రమము. అందుచేత దానితో సమృద్ధియగు నురుగు ఆరోగ్యకరముగు కేశములను పెంపొందించు శక్తి గలదు. పామోలివ్ దుమ్ము పోగొట్టి కేశములను శుభ్రపరచును. అది మీకు ఆహ్లాదకరమును చేకూర్చు. ఆరోగ్యకరముగ కేశములు పెరుగుటకు తోడ్పడును. ఆధునిక భారత స్త్రీలు తమ శిరోజములు మనోహరముగా నిగనిగలాడుచు పట్టువలె మృదువుగా నుండుటచే పామోలివ్‌కు ప్రాముఖ్యత నిత్తురు.

పామోలివ్ యొక్క సమృద్ధియగు నురుగు పొడుగాటి కేశములకు అందము చేకూర్చును


# పంతులుగారి పాఠం

ఒకరోజు ఉదయమే చొక్కాపక్కా లేకపోను ఏడ్చుకొనివున్న పన్నెండేళ్ళ పిల్లవాణ్ణి మాధవయ్య బడికి తీసుకువచ్చాడు. అంతవరకు ఏ పేరూ లేని వాడికి 'రాముడు' అని నామకరణం చేశాడు.

రాముడికి బడిలో చేరిన వారంరోజులకు పక్కా సమామ్నాయముగా వంద ఒంట్లూ వచ్చాయి.

రాముడి ముఖంలో తేజస్సూ కళ్ళల్లో కళా చూచి, చురుకైనవాడనీ ఊరికి పేరుతెస్తాడనీ చాలామందితో చెప్పాడు మాధవయ్య.

ఒకరోజు ఉదయం కా గుణింతం చెప్పాడు. సాయంకాలం చెప్పమన్నాడు. వరిచేలో పరిగె ఏరు కొని వచ్చిన గింజలతో పంచదారచిలకలు కొనుక్కు తిన్న రాముడు గుణింతం చెప్పలేకపోయాడు.

మాధవయ్య ఆశలన్నీ నిరాశలయిపోయాయి. ఎంతో అభివృద్ధి ఎదురుచూచినవానిలో మరెంతో తిరోగమనం కనిపించింది. కోపం పట్టలేక గట్టిగా రెండు దెబ్బలు కొట్టాడు.

అరచేతులమీద తగిలిన దెబ్బలు పొంగాయి. పలక పట్టుకుంటే వేళ్లు నొప్పి పుడుతున్నాయి. లేత అరటిఆకులవంటి చేతులకు కాలిన ఇనుము ముక్క అంటించినట్లు అయింది.

చింతబెత్తం పాములాగా కనబడుతూవుంది. గుణింతం రెండోరోజుకూడా చెప్పకపోవటంతో మళ్ళీ దెబ్బలు తగిలాయి. చింతబెత్తం పాశంలాగా, పంతులుగారు యముడులాగా కనబడటం జరుగుతూంది.

ఎంత కొట్టినా గుణింతం చెప్పలేని రాముణ్ణి మొద్దు అని తేల్చుకున్నాడు మాధవయ్య. అందరితోనూ అలాగే చెప్పేవాడు. అయితే హృదయంలోపల వాడిమీద ఉన్న ఆశ పూర్తిగా నాశనంకాలేదు.

తోటి పిల్లలందరూ గుణింతం అంతా నేర్చుకున్నారు. కానీ రాముడు వెనకబడిపోయాడు. మాధవయ్య గుణింతం మానేసి రెండో ఎక్కం చెప్పాడు.

రెండోరోజు ఎక్కం చెప్పమని అడిగాడు. రాముడు చెప్పలేకపోయాడు. బెత్తం ఝళిపిస్తూ కొట్టబోయాడు. ఉన్నట్టుండి రాముడు ఒక్క దూకుతో బడివాకిలి దాటి, ఎవరికీ దొరకకుండా వాలుగాలి తోలినంత తేలికగా వెళ్ళిపోయాడు.

వారంరోజులు బడికి రాలేదు. ఎంత వెదికినా దొరకలేదు. ఉదయం పలక తీసుకుని బడికి బయలుదేరి మధ్యలో మాయమవుతున్నాడు. చివరికి చెరువుగట్టుమీద ఉన్న రెండు బానలమధ్య దాక్కొనివున్న రాముడు దొరికిపోయాడు.

మళ్ళీ రెండో ఎక్కం అడిగాడు. రాముడు చెప్పలేకపోయాడు. కొట్టబోతుంటే పారిపోతాడని తలుపు దగ్గరకువేసి బెత్తం విరిగిపోయిందాకా కొట్టాడు.

బడికి రాక తప్పదనీ పారిపోవటానికి వీలు లేదనీ తెలుసుకున్నతరువాత పంతులుగారు బెత్తం ముట్టుకుంటే ఏడ్చేవాడు రాముడు.

"అనవసరంగా ఏందుకేడుస్తావ్" అని పంతులుగారు కొట్టేవారు. చేయగలిగింది ఏమీలేక సహించి ఊరుకునేవాడు.

పంతులుగారు కొట్టినప్పుడు ఏడిస్తే ఏడవద్దని కొడుతున్నాడు కాబట్టి, కొట్టినా ఏడవకుండా ఊరుకోవటం రాముడు అలవాటుచేసుకున్నాడు.

ఎవరిని కొట్టటానికి అయినా బెత్తం కదిపితే మెదలకుండా చేయిజాపి ఊరుకునేవాడు. అది చూచి పంతులుగారి హృదయం ద్రవించింది.

రాముణ్ణి కొట్టటంగానీ, తిట్టటంగానీ అనవసరమనీ, వాడికి చదువు రాదనీ మాధవయ్య నిర్ణయించుకొన్నారు.

రాముడు ప్రతిరోజా బడికి వచ్చేవాడు. వెళ్ళిపోయేవాడు. మాధవయ్య పాఠం చెప్పేవాడుకాదు. చెప్పమని రాముడు అడిగేవాడూ కాదు.

బడిలో మాట్లాడేవాడు కాదు. ఆటలు ఆడుకోడు. అల్లరి చేయడు. గంతులు వేయడు.

అలా అని బడిలో నిద్రపోయేవాడు కాదు. పైకప్పులో కదిలే సాలెగూడూ దాని అల్లికలో అందమూ, కిటికీలోంచి కనిపించే వస్తువి వైరంగా చూస్తూ ఉండేవాడు.

ఒకటో తరగతి మొదలుకొని అయిదో తరగతి దాకా అన్ని పాఠాలు మాధవయ్య చెబుతూ ఉండేవాడు.

రాముడుతోపాటు బడిలో చేరిన పిల్లలు త్వరత్వరగా చదువుకుంటూ వెళుతున్నారు.

మాధవయ్య అయిదో తరగతికి ఆవుపాఠం చెబుతూ ఉంటే రాముడు ఆవుబొమ్మ వేసుకుంటూ దిక్కులుచూస్తూ ఉండేవాడు.

తాడిచెట్టు — దాని ఉపయోగాలుగూర్చి పంతులుగారు చెబుతూవుంటే, తాటి ఆకుల బడి కప్పూ తాటివాసాల నిట్రాళ్ళూ చూచేవాడు. తాటి బుట్టలూ, తాటి ముంజలూ గుర్తుకు తెచ్చుకుని నోరు ఊరుతూవుంటే నోట్లో వేలు పెట్టుకుని చీకుతూ ఉండేవాడు.

ప్రతిరోజా సాయంకాలం పిల్లలు ఆడుకుంటూంటే చూస్తూ చిన్న పిల్లవాడు అయిపోతాడు మాధవయ్య.

పంతులుగారు లేనప్పుడు పిల్లల ఆటలు మరో పంథాలో సాగుతూ ఉండేవి.

తూనీగల్ని పట్టుకుని సగానికి రెక్కలు త్రుంచి నేలమీద విడిచిపెడితే ఎగరాలనే తాపత్రయంతో అవి గంతులు వేస్తూవుంటే పిల్లలుకూడా ఎగురుతూ ఉండేవారు. అవి ఎగరకపోతే చూస్తూ సంతోషించే తోటివాళ్ళని ఏమీ అనలేని రాముడు కళ్ళలోంచి నీటి బిందువులు జారేవి.

తూనీగల రెక్కలు ఉంచి తోకలకు దారాలు కట్టి విడిచిపెడితే అవి ఎగిరిపోగా దారాలు మళ్ళీ కంచెలకు పట్టుకొని ఆకాశంలోనూ ఆల్లాడేవాటిని చూచి ఏమి ఆనందం పొందేవాళ్ళో పిల్లలు రాముడికి అర్థమయ్యేది కాదు.

ఎవరో ఇద్దరు పిల్లలు చీమకన్నాల్లో వ్రేళ్ళు పెట్టి వెదికితే బలపాలు దొరుకుతాయనీ, తమకు దొరికాయనీ చెప్పారు. రాముడు అలానే వెతికాడు. బలపాలు దొరకలేదు. చీమలు కుట్టాయి. మళ్ళీ వెతికాడు. ఎంతకీ బలపాలు దొరకలేదు.

అతన్నీ, అతని అమాయకత్వాన్ని పిచ్చితనంగా, తెలివితక్కువగా భావించి అల్లరి అల్లరిగా నవ్వుతున్న పిల్లల్ని చూడటంతో వాడికి ఎక్కడలేని ఏడుపూ వచ్చింది.

పిల్లలు గోళికాయ లాడుకుంటూఉంటే రాముడు చూచి, ఇంటికిపోయి, డబ్బులు తెచ్చుకొని చేయినిండా గోళీలు కొని, ఆడుకోవటం కోసం వెళ్ళాడు.

గోళీల పందేల ఆటలో రాముణ్ణి చేతకానివాణ్ణిచేసి పిల్లలు అన్నీ కాజేశారు. ఏడుపు వచ్చింది. ఏడిస్తే పంతులుగారు కొడతారేమో నని మెదలకుండా ఊరుకున్నాడు.

బడిదగ్గర ఎవరో పిల్లలు బిళ్ళాకర్రా ఆడుకొంటున్నారు.

రాముడు ఆట చూస్తూ దూరంగా నిలబడి ఉన్నాడు. బిళ్ళ లేచి వచ్చి నుదుటికి తగిలింది. కనుతమీద బొప్పి కట్టింది. కొంచెం నెత్తురు వచ్చింది.

రాముడు ఎవరితో ఏమీ చెప్పలేదు. ఇంట్లో గాని, బడిలోగాని ఏమీ ఫిర్యాదుచేయలేదు.

మాధవయ్య అడిగాడు, అదేమిటిరా అని. పడ్డా నని మాత్రమే చెప్పాడు రాముడు.

ఎవరో పిల్లవాడు జరిగింది జరిగినట్లు చెప్పాడు.

ఆ విషయం విన్నతరువాత పంతులుగారికి బాధ కలిగింది. జాలివుట్టింది.

పలక పుచ్చుకుని, తల వంచుకొని మెల్లగా వెళుతున్న రాముణ్ణి చూచి 'పిచ్చిరాముడు' అనుకున్నాడు మాధవయ్య తనలో తాను.

ఆ ఊరిలో ఒక ఆంబోతు ఉండేది.

దాన్ని అందరూ పూజిస్తూ ఉంటారు. అది కనిపిస్తే నమస్కరించటం గ్రామంలో పరిపాటి అయింది.

ఆ ఆంబోతు ఏపొలంలో ఏంమేసినా ఎవరూ ఏమీ చేయరు.

దానికి ఎప్పుడూ కోపంరాదు.

అటువంటి ఆంబోతుకే అన్యాయం జరిగింది. జొన్నచేలోపడి మేస్తూవుంటే ఎవరో ఇద్దరు బడిసెలతో బాది పారిపోయారు. వాళ్ళని వెంటాడుతూ ఆంబోతు రంకెలువేస్తూ ఊరిలోకి వచ్చింది.

ఆరోజు ఆంబోతు కనపడిన ప్రతివాడినీ పొడిచిపోతూ వుంది. ఏదో విపరీతం జరిగిపోతూ ఉందని మాధవయ్య కలతజెందాడు.

పంతులుగారు భయపడిపోయారు. బడిముందు ఆడుకుంటున్న పిల్లల్ని లోపలికి కేకేశాడు. అందరూ పోయి మాధవయ్యను చుట్టుముట్టి నిలబడ్డారు.

రాముడు కిటికీలోంచి చూస్తున్నాడు. దూరంగా ఉన్న వేపచెట్టుక్రింద ఉన్న కుంటికుర్రాడు పరుగెత్తలేక కూర్చుండిపోయాడు. ఆంబోతు అటువైపే వెళుతూవుంది.

రాముడు మెరుపుతీగలాగా బడివెలుపలికి వచ్చి, పరుగుపరుగున పోయి కుంటివాడిని ఎత్తుకొని ఆంబోతుకి ఎదురురాకుండా చెరువుమలుపు తిరిగి రెండు వాముల మధ్యకు చేరి కూర్చున్నాడు.


మండవ
దిగ్గాలాచార్యులవారి

అయణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదాశ్రమం
వైవట్ వెధిడి
మద్రాసు-17

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన వస్తువులు, మనుష్యులకియొక్క ఆచూకి, దొంగిలింగిన సొమ్ము, విడిపోయినభార్య మొదలు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే జవాబు పంపగలము. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబువ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు2.

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకు గాను 30 సం॥ల పరిశోధనా ఫలితముగా లభ్య పరచుకొనబడి, పరమహంస క్రియలకు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి రాబోదు.

8 ఔ॥ రు. 3-75. పోస్టేజి ప్రత్యేకం.
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2

డాక్టర్ వృత్తి చేయండి!



విరామ కాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ ద్వార హోమియో పతి నేర్చుకొనుటకు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి

INDIAN HOMOEOPATHIC COLLEGE
(APW), JULLUNDUR CITY



## హూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన ధర్మమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, జన్మ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా లెక్క గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, ఆకస్మికద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మా సలహా వ్రాసి రు. 1-25 న. పై.లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతి చేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూర్తిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల ఫీజు వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.**


# పంతులుగారి పాఠం

రాముడు వెళ్ళటం చూసి రెండు క్షణాలు ఆగిపోయి, ఆ చోట చూసి, మళ్ళీ రంకెలు వేసుకుంటూ ఆంబోతు పొలాలలోకి వెళ్ళిపోయింది.

బడిలో నిలబడి రాముడువైపు చూస్తున్న పంతులుగారి హృదయంలో అమృతభావాలు తరంగితమవుతూ ఉన్నాయి.

ఆంబోతు తరుముకుంటే ఆ ఇద్దరూ చచ్చిపోయి ఉండేవాళ్ళు. అంత ఆవేశంలోనూ అది ఆలోచించగలిగింది.

ఆంబోతు వెళ్ళిపోయినతరవాత కుంటికుర్రాడిని ఎత్తుకొని రాముడు పొలాల మధ్యనుంచి బైటికి వచ్చాడు.

రాముడికి భయం కలిగింది. పంతులుగారి చేతిలో చింతబెత్తం నాగుపాములాగా కదలాడుతూంది.

కుంటికుర్రాడిని విడిచిపెట్టి ఎటయినా పారిపోదా మనుకున్నాడు. వాడికి భయంకలగటానికి కారణం మరేమీ లేదు. వారు చెప్పినట్లు బడిలోనే కూర్చోలేదు. పైగా వారిని అడగకుండా బడి విడిచిపెట్టి వెలుపలికి వచ్చాడు.

పంతులుగారు కొట్టవచ్చు, ననుకున్నాడు రాముడు.

అవిటివాడిని ఆపదనుంచి రక్షించాడని మాధవయ్యహృదయం ఆనందంతో చలించిపోతూ వుంది.

ప్రేమ ఉప్పొంగుతూవున్న పంతులుగారి చేతిలో బెత్తం చూసి రాముడు భయంతో వణికిపోతున్నాడు.

మాధవయ్య దగ్గరకువచ్చిన మరుక్షణంలో కుంటికుర్రాడిని కూర్చోబెట్టి చేయిచాపి నిలబడ్డాడు రాముడు.

చేయి అలా ఎందుకు చాపుతున్నాడో పంతులుగారికి అర్థంకాలేదు. ఆ పైన ఇలా అనిపించింది. మీమాట విని బడిలో కూర్చోకుండా, మిమ్మల్ని అడగకుండా వెలుపలికి వచ్చినందుకు కొట్టండి అన్నట్లుగా ఉంది చిన్ని చిన్ని వ్రేళ్ళ లేతచేయి.

పంతులుగారు బెత్తం వైపు, రాముడి ముఖం వైపు చూశారు. వాడి కళ్ళలోని ఏదో కాంతి ప్రవాహం దుఃఖంపొరలమధ్య మరుగుపడిపోతూ ఉంది.

పంతులుగారు రాముణ్ణి పట్టుకున్నారు. బెత్తం వైపు చూస్తూ వణికిపోతున్నాడు రాముడు.

బెత్తం కనిపించకుండాచేస్తే రాముడికి భయం తగ్గిపోతుందని పంతులుగారు భావించి ఒక చేతిలోంచి మరొక చేతిలోకి మార్చుకున్నారు.

పంతులుగారు కొట్టటానికి తయారవుతున్నారని రాముడు అనుకున్నాడుకాబోలు ఏడ్పు ప్రారంభించాడు.

మాధవయ్యహృదయం కరిగిపోయింది. బెత్తం ముక్కలుముక్కలుగా విరిచి ప్రక్కనే ఉన్న చెరువులో పారేశారు. ఆ ముక్కలు నీళ్ళమీద తేలి తేలి ఆవలిగట్టుకు చేరాయి.

రాముడిముఖంలో ఏడ్పు మాయమయింది. పంతులుగారు కన్నీరు తుడిచారు.




## ఆడవారికి అన్నివిధాలా అమరికగావుండే చేనేత వస్త్రాలు

అధునాతనమైన గులాబీరేకుల ఛాయవంటి ఛాయలో అత్యధునాతనమైన నమూనాలకోసం మీరు వెతుకుతూవున్నా లేదా ప్రాచీన సంస్కృతి చిహ్నాలనదగినవి మాత్రమే మీకు కావాలన్నా అన్ని రకాల వస్త్రాలువున్న హాండ్‌లూమ్ హౌస్‌ను దయచేయండి. పట్టు, నూలు వస్త్రాలు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చినవి — అనగా కాంచీపురం, కోయంబత్తూరు, ధర్మవరం, ఆరణి, బెనారస్, మైసూర్, శాంతిపూర్, కాశ్మీర్, ఇంకా ఇతర ప్రాంతాలకు చెందినవి అనేక రకాలు కలవు. విభిన్న రుచులు గలవారు ఎంచుకోవడానికి కావలసినన్ని రకాలు కలవు.

అందానికి చేనేత వస్త్రాలు

**హాండ్ లూమ్ హౌస్**
9, రతన్ బజార్, మద్రాసు-3
ఫోన్ : షోరూమ్ : 33405

ఈ క్రిందిబ్రాంచీలలో కూడా కలవు :
221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి-1
2, లిండ్సే స్ట్రీట్, కలకత్తా-16
9-ఎ, కానాట్ ప్లేస్, న్యూఢిల్లీ

హెడ్ ఆఫీసు : ఆల్ ఇండియా హాండ్‌లూమ్ ఫాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, అన్నపూర్ణ ఛేంబర్స్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1



ఉన్నట్టుంటే రాముడు గుణింతం చెప్పటం ప్రారంభించాడు. కా గుణింతం చెప్పాడు. అంతే కాదు. యోగుణింతంకూడా చెప్పాడు. రెండో ఎక్కంనుంచి పదహారో ఎక్కందాకా పొల్లు పోకుండా చెప్పాడు. అంతేకాదు, అమరం చెప్పాడు. తాటిచెట్టు ఉపయోగాలు చెప్పాడు.

మాధవయ్య హృదయంలో పొంగుతున్న ఆనందాల కెరటాల ఎత్తు ఎంత ఉందో తన్మయత్వంలో తబ్బిబ్బు అవుతున్న ఆయన గమనించలేకపోయాడు.

పంతులుగారు ఏతరగతిలో ఏం చెబుతూ ఉంటాడో, రాముడు ఏమేమి విన్నాడో అదంతా చెప్పేశాడు. మాధవయ్య రాముడ్ని ఎత్తుకున్నాడు. కుంటిక్కుర్రాడు నేలమీద దేకుతూ వెంట వస్తున్నాడు.

* * *

ఇది జరిగి ఇరవై సంవత్సరాలు అవుతూఉంది. ఇప్పుడు పట్నంలో తహసీల్దారుగా పని చేస్తున్న రాముడు ఆ పల్లెకు వస్తే పాత జ్ఞాపకాలతోపాటు పంతులుగారి ఆకారం గుర్తుకువచ్చి జయుణ్ణి చూడ్డానికి వెళితే వారి చేతిలో బెత్తం ఉండదుగాని నిగతా రూపమంతా మామూలుగానే ఉంటుంది. ★

---

క్రొత్త యువకునికి వార్తా సంకలనంలోని కిటుకులను విశదపరిచాడు పెద్ద.

"చూడు బాబూ! వార్త యొక్క శీర్షిక పాఠకుని మనస్సుని ఆకర్షించేటట్లు వుండాలి. ఉదాహరణకి యీ రైలు ప్రమాదమే తీసుకో. మెయిలుబండి, గూడ్సుబండీ ఢీకొని నలుగురు ప్రయాణీకులు మరణించారని కదా! దీనికి శీర్షిక ఎలావుండాలంటే "గూడ్సు బండితో మెయిలు బండి ఢీ! అలాగే ఉపశీర్షికలు కూడా ఆకర్షణీయంగా వుండాలి"

అందిస్తే అల్లుకుపోయేరకం ఆ యువకుడు, రెండు నిముషాల్లో ఆ వార్తకు శీర్షిక ఉపశీర్షికలను వ్రాసుకొచ్చాడు. "గూడ్సు బండితో మెయిలుబండి ఢీ!" నలుగురు ప్రయాణీకులు ఢాం!"

డి. గోపాలకృష్ణమూర్తి (గద్వాల)


లాభదాయకమైన లఘు పరిశ్రమ
ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే తావులు, ముడి పదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం – యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, వెల రూ. 13/- తపాలాఖర్చు రూ. 1·61· Phone: 229835·

COTTAGE INDUSTRY, (WN-38),
P.B. 1262, Jamuna Road, Delhi-6.



కుటుంబము అంతకీ...

కాల్గేట్ ఆల్-పర్‌పస్ టాల్కంలో వింతైన పుష్పముల చాలసేపు ఉండే పరిమళము లభిస్తుంది



పొదుపు మరియు పేరుగాంచిన కాల్గేట్ నాణ్యత....



స్నానానంతరము, దుస్తులు ధరించే ముందు మరియు వీధిలోకి వెళ్లినపుడు, కాల్గేట్ టాల్కమ్‌ను మీ ఒళ్లంతా జల్లుకోండి....



మృదువైన మరియు సౌమ్యమైన యీ పౌడరు పాపాయి లేత చర్మమునకు దివ్యమైనది




కాల్గేట్
ఆల్-పర్‌పస్ టాల్కు